జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 16 ఫిబ్రవరి 2026 పేజీలు : 14




2 లో..



## దేవాలయాలకు పోటెత్తిన భక్తులు



2

## నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు

నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికల కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లపై ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించబడింది.

## దేవాలయంలో నిచ్చల ఛాయ
# మహా అద్భుతం

- ఆలయాలను అభివృద్ధి చేస్తాం
- ఛాయా సోమేశ్వరాలయాన్ని యునెస్కో గుర్తించాలి
- మేయర్ పీఠాన్ని మహా శివరాత్రికి ప్రజలు ఇచ్చిన కానుక
- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- మహాశివరాత్రి పచ్చల,ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేసిన మంత్రి



నల్గొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ ఛాయా సోమేశ్వరాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం మహాశివరాత్రి సందర్భంగా ప్రజలు ఇచ్చిన కానుక అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పానగల్ లోని చారిత్రాత్మక పచ్చల,ఛాయా సోమేశ్వరాలయాలలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి ...మిగతా 2లో

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

2



## గ్రామీణ ప్రాంతంలోని
# క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాలి

ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్



8

# నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు

**ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి**

**సమగ్ర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం**

**అధికారులు శాంతియుతంగా, పారదర్శకంగా పనిచేయాలి**

**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర**



నల్గొండ టౌన్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)

నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికల కార్యక్రమం నిర్వహణకు



సంబంధించి సమగ్ర ఏర్పాట్లపై ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు ఎన్నికల అధికారి, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర మాట్లాడుతూ .. ఈ కార్యక్రమాన్ని శాంతియుతంగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలపై విస్తృతంగా చర్చించబడిందని అన్నారు. అనంతరం కౌన్సిల్ హాల్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి, కార్పొరేటర్లు, ఆహ్వానితులు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల కోసం కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించబడింది. అలాగే సౌండ్ సిస్టమ్, తాగునీరు, విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక స్థలం, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని మరియు అప్పగించిన బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని అధికారులకు సూచించారు.

## దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

చింతపల్లి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చింతపల్లి మండలంలోని ఉన్న శివలయాల్లో భక్తులు పోటెత్తారు.శివాలయాలతో పాటు సాయి మందిరం,హనుమాన్ దేవాలయాలకు తెల్లవారుజామున నుండే భక్తులు భారీ ఎత్తున స్వాములను,అమ్మవార్లను దర్శించుకున్నారు.దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,జాగారాలతో శైవక్షేత్రాలన్ని అధ్యమిక శోధను సంతరించుకుంది.ఇక ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

# దేవాలయంలో నిచ్చల ఛాయ మహా అద్భుతం

**ఆలయాలను అభివృద్ధి చేస్తాం**

**ఛాయా సోమేశ్వరాలయాన్ని యునెస్కో గుర్తించాలి**

**మేయర్ పీఠాన్ని మహా శివరాత్రికి ప్రజలు ఇచ్చిన కానుక**

**రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**మహాశివరాత్రి పచ్చల,ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక పూజలు**

**రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు అందజేసిన మంత్రి**

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలంతా సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు పానగల్ లోని పచ్చల,ఛాయా సోమేశ్వరాలయాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని ఆన్నారు.ఛాయా సోమేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు వల్ల ఎన్నో నిధులు వస్తాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి వారసత్వ సంపదగా గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. 11 ,12 వ శతాబ్దంలో చోళులు ఈ ఛాయా సోమేశ్వరాలయంను నిర్మించారని గర్భగుడిలో శివలింగం మీద రోజంతా ఒక స్తంభం నీడ నిరంతరంగా పడడం మహా అద్భుతం అని అన్నారు. అభివృద్ధి పనులు మరింత వేగవంతం మేయర్ ఎన్నిక తర్వాత అభివృద్ధి పనులను వేగవంతంగా చేయడమే జరుగుతుందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చేయడంతో పాటు గ్రీన్ సిటీగా మారుస్తానని మంత్రి పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో కార్పొరేటర్ చేరిక**





నల్లగొండ కార్పొరేషన్ 11 డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన పాలకూరి సుమలత సంతోష్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం జరిగే మేయర్ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ మేయర్ అభివృద్ధికి ఓటేస్తామని చెప్పారు. మంత్రి సహకారంతో తమ వార్డును మరింత అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండగోని యాదయ్య, పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గురీజాల నరేందర్, బుర్రి యాదయ్య, కొమ్మనబోయిన జానీ యాదవ్, కోడిదల ఎల్లయ్య, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, గుండగోని శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**పానగల్ పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ప్రతినిధి): మహాశివరాత్రి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని చారిత్రాత్మక పానగల్ పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర గలిగిన ఈ చారిత్రాత్మక ఆలయాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తానాని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఆలయాలను యునెస్కో గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని,11-12వ శతాబ్దాలకు చెందిన ఈ ఆలయాలలో అద్భుత శిల్పకళ ఉట్టిపడుతుందని,ఛాయా సోమేశ్వరాలయం గర్భగుడిలో ఎప్పుడు ఒకేలా నీడ నిచ్చలంగా ఉండడం ఇక్కడ ఒక అద్భుతమని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా నల్గొండ కార్పొరేషన్ గెలిపించి ప్రజలు గిఫ్టుగా ఇచ్చారని, మేయర్ ఎన్నిక తర్వాత అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందిన్నారు.







# శ్రీ వెంకటేశ్వర స్వామివారి 23వ బ్రహ్మోత్సవాలు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆహ్వానం**



**భూధాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కనుముక్కుల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా 24వ తేదీన స్వామివారి తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తిరుకల్యాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, అలాగే భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ కి ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించడం జరిగినట్లు తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కోట మల్లారెడ్డి పుష్పలత, కనుముక్కుల గ్రామ సర్పంచ్ చుక్క శోభ శంకర్, ఉప సర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు కలకొండ భారతమ్మ బాబు, పడమటి శ్రీనివాస్ రెడ్డి, షేక్ షరీఫా జహంగీర్, గ్రామ పెద్దలు కోట సత్తి రెడ్డి, రంగా మధు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేళ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 15,(ప్రజా జ్యోతి):**





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామ శ్రీ భోగలింగేశ్వర స్వామి శివాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు ఉదయం నుంచి ఆలయంలో అర్చకులు సోమేశ్వర్ అయ్యగారు ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేకాలు, రుద్రపారాయణం, బిల్వార్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి స్వామివారికి పాలు, తేనె, పన్నీరు తదితరాలతో అభిషేకం చేసి ప్రత్యేక హారతులు సమర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ.... మహాశివరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్య సంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని పరమశివుని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలతకుండా సకల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి భక్తి పారవశ్యంతో నిండిపోయింది.

# శివనామ స్మరణతో మారుమోగిన దేవాలయాలు

**శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్‌లు**

**గుండాల, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):**



గుండాల మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు .శివనామ స్మరణతో శివాలయాలు మారుమోగగా, తెల్లవారుజాము నుంచే భక్తులు అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. మధ్యాహ్నం నుండి భక్తులు బారులు తీరగా శివపారాయణం చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.మండల కేంద్రంలో రమేష్ శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవం వేద మంత్రాల నడుమ ఘనంగా జరిగింది. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, భార్గవి, ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పర్వదినం సందర్భంగా గ్రామాల్లో భక్తి పారవశ్యం నెలకొని రాత్రంతా జాగరణ నిర్వహించారు.



# నూనెగూడెంలో ఉమామహేశ్వర దేవాలయ ప్రథమ వార్షికోత్సవం వైభవంగా



**గుండాల, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో శ్రీ వినాయక కుమారస్వామి, నవగ్రహ, నందీశ్వర, ప్రసన్నాంజనేయ సహిత ఉమామహేశ్వర దేవాలయ ప్రథమ వార్షిక వారోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూనెగూడెం సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా సాగాయి.ఉత్సవాల సందర్భంగా గణపతి పూజ, ఆంజనేయ స్వామి పూజ, శాంతి హోమతో పాటు పూర్ణాహుతి, నవగ్రహాల పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఉమామహేశ్వర స్వామివారిని గ్రామంలో ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో స్వామివారికి హారతులు సమర్పించారు.అనంతరం ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు స్వామివారుల ఆశీర్వాదాలు పొందారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అండెం సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మద్దేపురం కొండమ్మ పరశురాములు, అండెం వెంకటరెడ్డి, ఆలేటి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గన్న సురేందర్ రెడ్డి, కార్యదర్శి అండెం రాజశేఖర్ రెడ్డి, మలిపెద్ది మధుసూదన్ రెడ్డి తదితర కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సేవాసమితి సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.

# కాశీ విశ్వేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**ఆలేరు ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం రోజున ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా కొల్లూరు గ్రామంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జనగామ ఉపేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత ని శాలువాతో సన్మానించారు.కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి దంపతులు, జనగామ నరసింహారెడ్డి,సుశీల దేవి ఫౌండేషన్ చైర్మన్,గ్రామ సర్పంచ్ జనగామ సుధారాణి శ్రీపాల్ కళాకారులు గ్యాదపాక రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# అనాథల చెంత వేలంగి రాజు జన్మదిన వేడుకలు!

కోదాడ అశోక్ నగర్ ఆశ్రమంలో అన్నదానం..

కేక్ కట్ చేసిన బీజేపీ శ్రేణులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు జన్మదిన వేడుకలు ఆదివారం కోదాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆడంబరాలకు పోకుండా, సేవా దృక్పథంతో అనాథ పిల్లల మధ్య ఈ వేడుకలను నిర్వహించడం విశేషం.పట్టణంలోని అశోక్ నగర్‌లో ఉన్న శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల మరియు అనాథ ఆశ్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆశ్రమ పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేలంగి రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు మరియు అక్కడి నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమయ్యే ఓర్సు వేలంగి రాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవా గుణమే ఆయనకు శ్రీరామరక్ష అని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వేలంగి రాజుకు ఈ పుట్టినరోజు మరిన్ని విజయాలను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోదాడ మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు, చిలుకూరు మండల అధ్యక్షులు మహేష్, కోదాడ మండల కార్యదర్శి మెండం వెంకయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం, ఎర్ర మాల గోపయ్య, మేకల సౌజన్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన కోదాడ..

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు!

తెల్లవారుజాము నుండే శివాలయాలకు పోటెత్తిన భక్తులు..

అభిషేకాలు, జ్యోతి ప్రజ్వలనలతో భక్తిపారవశ్యం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 15( ప్రజాజ్యోతి) : లోకనాయకుడు, ఆ భోళాశంకరుడికి అత్యంత ప్రీతికరమైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణం శివనామస్మరణతో మారుమోగింది. ఆదివారం తెల్లవారుజాము నుండే భక్తులు భక్తిశ్రద్ధలతో శివాలయాలకు పోటెత్తారు. "హర హర మహాదేవ.. శంభో శంకర" అంటూ భక్తులు చేసిన నినాదాలతో ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పట్టణంలోని ప్రధాన దేవాలయాల్లో శివలింగాలకు భక్తులు పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం లో ఇక్కడి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. కోదండ రామాలయం ు అయ్యప్ప స్వామి దేవాలయంలలో ఈ ఆలయాల్లోని శివలింగాలకు భక్తులు బిల్వపత్రాలతో పూజలు చేసి, పాలు, పెరుగు, తేనెతో అభిషేకాలు జరిపారు. జ్యోతుల వెలిగింపు – ఆధ్యాత్మిక దీప్తి శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు దేవాలయాల్లో జ్యోతులను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రంతా జాగరణ చేసేందుకు సిద్ధమైన భక్తులు శివలీలలు, భజనలతో ఆలయాలను సందడిగా మార్చేశారు. ఉపవాస దీక్షలతో ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశాయి.దేవాలయాలకు వచ్చే భక్తులతో కోదాడ



పట్టణ వీధులన్నీ కిటకిటలాడాయి. శివ నామస్మరణతో పాటు ఆధ్యాత్మిక గీతాల ఆలాపనతో కోదాడ కైలాసాన్ని తలపించింది. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణతో పాటు పలు చోట్ల స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశాయి.



# టీటీడీ జెఈవో శరత్‌కు ఘనసన్మానం



మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):

తిరుమల తిరుపతి దేవస్థానం జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమితులైన రిటైర్డ్ ఐ ఎ ఎస్ డాక్టర్ ఆడావత్ శరత్ నాయక్ ఆదివారం దామరచర్ల మండల కేంద్రానికి రాగా బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి పేరుతో గల శాలువా,పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూతెలంగాణకు చెందిన ఒక మాజీ ఐఏఎస్ అధికారికి తిరుమల తిరుపతి దేవస్థానం జెఈఓ గా నియామకం చేయడం ఆయన సమర్థతకు, పనితనానికినిదర్శనమని అన్నారు. ఒక గిరిజన అధికారికి ఉన్నతమైన టీటీడీ జెఈఓ గా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునియమించడం హర్షణీయమన్నారు. జేఈవోగానియామకమైన శరత్ భవిష్యత్తులో టీటీడీలో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.సన్మాన కార్యక్రమంలోనాయకులు స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు జైత్రం నాయక్,డాక్టర్ జితేందర్,సైదా నాయక్, బంజారా సంఘం నాయకులు సీతారాం నాయక్, మాత్య నాయక్, రఘు నాయక్,బన్సీలాల్ నాయక్,గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి ):



సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, దాసరి గూడెం సర్పంచ్ ఉప్పల వెంకటరెడ్డి, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లెందుల కిట్టు, వారాల రమేష్, వద్దే భూపాల్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, రేగటి నవీన్ రెడ్డి, మల్కా శంకర్, గౌరీ దేవి లక్ష్మయ్య, చీర లింగయ్య, కూకుట్ల గణేష్, పున్నపురాజు వెంకన్న, మిట్టే శంకర్ రెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, గాదరి శంకర్, గౌరీ దేవి రాజు, ఒంటెపాక శివ, శేఖర్, వనం సతీష్, కట్ట సాయి, శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా శివరాత్రి వేడుకలు



**ఆలేరు ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో కొండ్రెడ్డి నరసింహారెడ్డి దంపతులు మహాశివరాత్రి వేడుకలను పాత శివాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పార్చన చేసి స్వామివారికి నైవేద్యం పెట్టారు. అనంతరం గ్రామస్తులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగుల గాని నరసయ్య ,సత్త రాజయ్య, సాగర్ స్వామి ,నరేందర్, సారయ్య, మల్లేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మండలం కేసారంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి వారి దేవాలయంలో దక్షిణామూర్తికి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి వేడుకలను



ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.తెల్లవారుజాము నుండే స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్ తో పాటు కాసరబాద్ గ్రామ సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి,దండు మురళీధర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బత్తుల రంజిత్ గౌడ్, తంగెళ్ల కృష్ణ, బుసిగంపల జానీ, చింత శ్రీను, చింత మట్టయ్య,వెన్న యుగేందర్ రెడ్డి, బుసిగంపల సతీష్, మడ్డి శంకర్, శిరసనగండ్ల శ్రీను,బత్తుల తరుణ్,సంతోష్, బత్తుల వెంకటేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలను పట్టించుకోని అధికారులు



**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**ఆలేరు ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

కొలనుపాక గ్రామ పేద ప్రజలను అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ భూమి పేదలకు పంచాలని పార్టీ గతం నుండి భూపోరాటం చేస్తుందని ఇంతవరకు అధికారులు పట్టించుకోవడం లేదని మనిపద్దారు. అనంతరం భూ స్థలాలను వారు పరిశీలించి ఇంటి స్థలాలు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి కనకయ్య, రవి ,ప్రవీణ్, భవాని ,ఉపేందర్, యాదమ్మ ,చిరంజీవి, మహేందర్ ,ప్రశాంత్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**బాలాజీ నగర్‌లో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు..**

**మహారాజ్ జీవితం సమాజానికి ఆదర్శం!**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 15( ప్రజాజ్యోతి) :**

బంజారాల ఆరాధ్యదైవం, దయ మరియు కరుణకు ప్రతీక అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మిణి బాయి దంపతులకు జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆయన అసాధారణ ప్రవర్తనతో అందరినీ ఆశ్చర్యపరిచేవారని, ఆకలితో ఉన్నవారికి తన వద్ద ఉన్న ఆహారాన్ని పెట్టి తాను అడవిలో దొరికే బంకమట్టితో చేసిన రొట్టెలను తినేవారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు.



**ముందే చెప్పిన కాలజ్ఞాని**

ఆకలితో ఉన్నవారికి అన్నం, దాహంతో ఉన్నవారికి నీరు ఇవ్వాలని సేవాలాల్ బోధించారని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో నీళ్లను కూడా డబ్బుతో కొనాల్సిన పరిస్థితి వస్తుందని, ఎద్దు లేకుండానే బండ్లు నడిచే కాలం వస్తుందని ఆయన వందల ఏళ్ల క్రితమే ముందే ఊహించి చెప్పిన కాలజ్ఞాని అని వివరించారు. ఆయన జీవితం యావత్ సమాజానికి, ముఖ్యంగా బంజారా జాతికి దిక్సూచి వంటిదన్నారు.

**బంజారా నాయకుల డిమాండ్లు:**

ఈ వేడుకల సందర్భంగా బంజారా నేతలు ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు.గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చాలని, పార్లమెంటులో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని,ఆయన చరిత్రను పాఠశాల పాఠ్యపుస్తకాల్లో చేర్చి భావితరాలకు అందించాలని, ఫిబ్రవరి 15ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి, అధికారికంగా ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మరియు యువకులు పాపా నాయక్, కోటియా నాయక్, రాజు నాయక్, రవి నాయక్, నాగేందర్ నాయక్, రాము నాయక్, రాజు నాయక్ మరియు నవ చైతన్య యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజన కీర్తనలు, నృత్యాలతో బాలాజీ నగర్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల అయిలయ్య దంపతులు

**జైన మందిరం వద్ద టాంగా ( గుర్రాపు బండి) నడిపిన సందడి చేసిన బీర్ల అయిలయ్య**

**ఆలేరు ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితతో కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడైన శివయ్యను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది.ఆలేరు నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జైన మందిరం సమీపంలో టంగా నడుపుతూ సందడి చేశారు. స్థానికులతో కలిసి స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ఆయన ఆప్యాయంగా గడిపారు.టంగా ఎక్కి స్వయంగా నడిపిన ఆయనను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నాయకుడు తమ మధ్య సాధారణ వ్యక్తిలా కలిసిమెలిసి ఉండడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, చాడ రాజు, సోమిరెడ్డి, దూడల రమేష్, బండపల్లి మహేష్, అమృతం బాలరాజు, సొంటెం మహేష్, మహిళలు యువకులు పాల్గొన్నారు



# మున్సిపల్ ఎన్నికల్లో జైవీర్ మ్యాజిక్

**- 92 శాతం సక్సెస్ రేటుతో ప్రభంజనం**

**- 3 రోజుల్లో 12 వార్డుల్లో ప్రచారం**

**- 11 చోట్ల హస్తం పార్టీ గెలుపు**

**- మున్సిపాలిటిలో వ్యూహం సక్సెస్**

**- సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టిన జైవీర్**

**హాలియా,ఫిబ్రవరి15(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అజేయ శక్తిగా నిలిచారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించిన బాధ్యతను భుజానికెత్తుకున్న ఆయన తన రాజకీయ చతురతతో ఫలితాలను కాంగ్రెస్ వైపు తిప్పారు.కేవలం మూడు రోజుల్లోనే అసాధ్యం అనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేస్తూ రాజకీయ ఉద్దండులకు కూడా అర్థం కాని రీతిలో వ్యవహరించి హాలియా నందికొండ మున్సిపాలిటీలో హస్తం జెండాను ఎగరవేసి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచారు.

**సాగర్ కోటలో తిరుగులేని హవా**

తన సొంత గడ్డపై ఎమ్మెల్యే జైవీర్ గాలి వాటం కాదు.. సునామి సృష్టించారు.నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతి చోటా కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది.నాగార్జునసాగర్ నందికొండ 12 వార్డులకు గాను 11 వార్డులు హాలియా 12 వార్డులకు గాను 11 వార్డులు కైవసం చేసుకొని తన పట్టును నిరూపించుకున్నారు.

**నాగార్జున సాగర్ లో జైత్ర యాత్ర**

నందికొండ హాలియా మున్సిపాలిటీలోనూ జైవీర్ వ్యూహం ఫలించింది.హాలియా లో అత్యంత కీలకమైన 12 వార్డులకు గాను 11 గెలుచుకోగా నందికొండలో 12 వార్డులకు గాను 11 స్థానాలను హస్తం ఖాతాలో వేశారు.ప్రత్యర్థుల కంచు కోటలుగా ఉన్న ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ ప్రభావాన్ని చాటడంలో సఫలీకృతమయ్యారు.

**రికార్డ్ స్థాయిలో గెలుపు రేటు**

మొత్తంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రచారం నిర్వహించిన 24 వార్డుల్లో కాంగ్రెస్ ఏకంగా 22 స్థానాలను గెలుచుకుంది.అంటే సుమారు 92 శాతం సక్సెస్ రేటుతో ఆయన మోస్ట్ సక్సెస్ ఫుల్ లీడర్ గా నిలిచారు.పగలు రేయి ఏకం చేసి ఆయన సాగించిన ఇంటింటి ప్రచారం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా



ఓట్ల వర్షం కురిసింది.మాట ఇస్తే తప్పని నైజంతో పురపోరులో తనదైన మార్క్ రాజకీయాన్ని చాటిచెప్పారు.

**ప్రజా విజయం..పెరిగిన బాధ్యత**

ఈ ఫలితాలపై ఎమ్మెల్యే జైవీర్ స్పందిస్తూ ..ఇచ్చిన మాట తప్పని నైజంతో అభివృద్ధిపై ఉన్న నిబద్దత తోనే ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచారని పేర్కొన్నారు.ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమని ఆయన స్పష్టం చేశారు.

# నేడే 'కోదాడ' మున్సిపల్ పీఠంపై తేలనున్న ఉత్కంఠ:

**చైర్మన్ పదవి ఎవరికి?**

**క్యాంపుల నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి అభ్యర్థులు..**

**'జనరల్ మహిళా' పీఠంపై తీవ్ర పోటి**

**'హ్యాట్రిక్' మహిళ విజేత ఎవరో?**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిర్ణయమే ఫైనల్!**

కోదాడ, ఫిబ్రవరి 16: కోదాడ మున్సిపాలిటీ పీఠంపై నేడు స్పష్టత రానుంది. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 27 వార్డులతో ఏకపక్ష విజయం సాధించినప్పటికీ, చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందనే అంశం నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. చైర్మన్ పదవి 'జనరల్ మహిళ' కు కేటాయించడంతో, గెలిచిన మహిళా కౌన్సిలర్ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది.

**క్యాంపుల నుండి కౌన్సిలర్ల రాక**

గత మూడు రోజులుగా హైదరాబాద్ సమీపంలోని రహస్య రిసార్టుల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులు నేడు ప్రత్యేక లగ్జరీ ఏసీ బస్సుల్లో నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకోనున్నారు. ఇతర పార్టీల ప్రలోభాలకు తావు లేకుండా, సామాజిక వర్గాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఉండేందుకు అధిష్టానం ఈ క్యాంపులను నిర్వహించింది. అభ్యర్థులందరూ ఏకతాటిపై ఉండి అధిష్టానం సూచించిన అభ్యర్థికే ఓటు వేయాలని ఇప్పటికే పార్టీ విప్ జారీ చేసినట్లు తెలుస్తోంది.

**ముగ్గురు లేదా నలుగురు రేసులో ఉన్నట్లు తెలుస్తుంది.**

చైర్మన్ పదవి కోసం ప్రధానంగా బలమైన సామాజిక వర్గీయులు మరియు బీసీ మైనార్టీలకు చెందిన సామాజిక వర్గాలకు చెందిన మహిళా నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.భారీ మెజారిటీ సాధించిన వారు ఒకవైపు, పార్టీ విధేయులు మరోవైపు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ముఖ్యంగా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎవరి వైపు మొగ్గు చూపుతారనే దానిపైనే సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు**


చైర్మన్ ఎన్నిక ప్రక్రియ దృష్ట్యా పోలీసులు మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. అభ్యర్థులకు మినహా ఇతరులెవరికీ లోనికి అనుమతి లేదు. ఏవైనా ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.చరిత్రలో నిలిచే ఘట్టం

మునుపెన్నడూ లేని విధంగా భారీ మెజారిటీలతో మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్, పాలనలోనూ అదే వేగాన్ని చూపించాలని భావిస్తోంది. కొద్దిసేపట్లో జరగనున్న ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ పూర్తి కానుంది.

**అదృష్టం ఎవరిని వరిస్తుంది?**

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడి మూడు రోజులు గడుస్తున్నా, కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ ఎంపికపై నెలకొన్న ఉత్కంఠ నేటితో తెరపడనుంది. గత మూడు రోజులుగా బయటి ప్రపంచానికి దూరంగా, రహస్య ప్రాంతాల్లోని క్యాంపుల్లో గడిపిన కౌన్సిలర్లు నేడు పట్టణానికి చేరుకోనున్నారు. మున్సిపల్ పీఠాన్ని వరుసగా మూడవసారి అధిరోహించి 'హ్యాట్రిక్' సృష్టించే అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్గా మారింది. రేపు జరగనున్న చైర్మన్ ఎంపిక ప్రక్రియలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని విప్ జారీ చేసిన విషయం కూడా తెలిసిందే ఇక వైస్ చైర్మన్ ఎంపికలో కూడా కొంత ఉత్కంఠ ఉందని చెప్పవచ్చు.. చైర్మన్ బలమైన సామాజిక వర్గానికి కట్టబెడితే వైస్ చైర్మన్ గిరి బలహీన వర్గాల సామాజిక వర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు మంత్రి సుముఖంగా ఉన్నట్టు తెలుస్తుంది..

అంతిమంగా మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందనేది అధిష్టానం వద్ద ఉన్న 'సీల్డ్ కవర్' నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. పార్టీ ఆదేశించిన అభ్యర్థికే కౌన్సిలర్లందరూ మద్దతు తెలపాల్సి ఉంటుంది.పట్టణ ప్రజలందరూ నేడు తమ మున్సిపాలిటీకి తొలి పౌరురాలు ఎవరవుతారోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఎవరో తెలియాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే!



# శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

**పోటెత్తిన భక్తులు, పుణ్యస్నానాలు, పూజలు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. నియోజకవర్గంలోని ప్రముఖ క్షేత్రాలైన వాడపల్లి, బౌద్ధంపాడు (సత్రశాల), ఆమనగల్లు రామలింగేశ్వర క్షేత్రం, దామరచర్ల లోని త్రికూటే శ్వర ఆలయం, పట్టణం లోని ఉమామహేశ్వర ఆలయం,ఆయా గ్రామాల లోని ఆలయాలు భక్తుల తో కిటికిటలాడాయి. తెల్లవారుజామునే క్షేత్రాల వద్దకు చేరుకున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద భక్తులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు అన్నదానకార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనేకమంది భక్తులు ఉపవాస దీక్షలు, శివనామస్మరణ చేస్తూ ఆధ్యాత్మిక చింతనలో గడిపారు. శివరాత్రి జాగరణలు చేస్తూ లింగోద్భవ సమయంలో జరిగే ప్రత్యేక పూజలు, అభిషేకాలను, స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. భక్తుల కోసం అనేక దేవాలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.





వాడపల్లి క్షేత్రంలో ఎమ్మెల్సీ దంపతులు :- దామరచర్ల మండలంలోని సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, లలిత దంపతులు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# న్యాయవాది ఖదీర్ హత్య అమానుషం

- ఐలు మిర్యాలగూడ అధ్యక్షుడు పరమేష్




మిర్యాలగూడ,ఫిబ్రవరి 15, ( ప్రజాజ్యోతి ):

రంగారెడ్డి జిల్లాఅత్తాపూర్ లో న్యాయవాది ఖదీర్ దారుణ హత్యను ఆదివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షుడు పూసపాటి పరమేష్ తీవ్రంగా ఖండించారు. స్థానిక కోర్టుల ప్రాంగణంలో మాట్లాడుతూ సులేమాన్ నగర్‌లోని కార్యాలయంలో ఉన్న న్యాయవాది ఖదీర్‌పై దుండగులు దాడి చేసి హతమార్చడాన్ని ఖండిస్తూ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఆమోదించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఐలు జిల్లా కమిటీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో లాయర్స్ యూనియన్ సభ్యులు అంజయ్య, భవాని, రాజేష్, రమేష్ నాయక్, నాగరాజు, ఆర్.సైదులు, రామచంద్రలు పాల్గొన్నారు.

# ఓడిపోయామని దాడి చేయడం సరి కాదు

భువనగిరి,ఫిబ్రవరి 15

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ని వల్ల బోజు,స్వరూప కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయారు.బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏలె స్వరూప గెలిచారు.ఒకట వార్డు కాంగ్రెస్ అభ్యర్ధి వల్ల బోజు స్వరూప రాణి,ఓటమి జీర్ణించుకోలేక పద్మశాలి కులస్తుల ఇండ్ల పైన ఖాళీ,బీరు సీసాలతో దాడులకు పాల్పడ్డారని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ క్రమంలో ఏకంగా నిన్న రాత్రి ఇండ్ల,పైన ఖాళీ మద్యం సీసాలను విసిరేస్తూ హల్చల్ చేశారని మాకు ఓట్లు వేయలేదు అంటూ బూతులు తిట్టినారని పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు ఓటర్లను,ఆకర్షించేందుకు పంచిపెట్టిన చీరలు,హాట్ బాక్స్ లను రోడ్డు మీద వేసి ర్యాలీగా పోలీస్ స్టేషన్ వచ్చి అరాచకాలు నశించాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాళ్ళతో మాకు ప్రాణభయం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు.అదే విధంగా ప్రజాస్వామ్యం లొ ఇటువంటి అరాచకాలు సృష్టించడం ఏ మాత్రం సరి కాదని అన్నారు.రాజ్యాంగం కల్పించిన ఓటు అనే వజ్రయుదాన్ని మేము వినియోగించుకున్నామని తెలిపారు. ఈ కుళు ్ళ కుతంత్రాల రాజకీయం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.




# చైర్మన్‌గా బిసిలకు ఛాన్స్ ఇవ్వండి..!

## 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న చిలుకూరి బాలుకు అవకాశం కల్పించండి

## వేలాదిగా తరలివచ్చి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని, మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న చిలుకూరి బాలుకు అవకాశం కల్పించాలంటూ ఆదివారం వేలాదిగా తరలివచ్చిన బీసీ నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు పట్టణం లోని క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కు వినతి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీసీల ప్రాతినిధ్యమే లేనందున ఈసారి బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పదవులను కూడా ఇతర నాయకుల కోసం త్యజించి, పార్టీ అధికారం లేకపోయినా కష్ట కాలంలో కూడా 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు చిలుకూరి బాలు అని, బాలుకు ఈసారి చైర్మన్గా అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈసారి కాంగ్రెస్ కౌన్సిలర్లుగా గెలుపొందిన 31 మందిలో అత్యధికంగా బీసీలే ఉన్నారని దీనిని కూడా పరిగణలోకి తీసుకొని బాలుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, ప్రజలు ఉన్నారు.

# గిరిజన జాతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు సేవాలాల్ మహారాజ్

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15,( ప్రజాజ్యోతి ):

గిరిజన జాతుల అభివృద్ధి,సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలోనిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి వారు పాల్గొన్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల లు వేసి మహా భోగ్ భండార్ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సేవాలాల్ బాల్యంలోనే వేదాలు, శాస్త్రాలు పట్టించడం తోపాటు అనేక భాషల్లో నిపుణుడయ్యారన్నారు.





ఆయుర్వేదం, నేచురోపతి వంటి వైద్య విద్యల్లో నైపుణ్యం సాధించార న్నారు. సమాజంలో వ్యాపించినమూఢాచారాలు, మంత్రతంత్రాలు, పశుబలులు వంటివాటిని వ్యతిరేకించారన్నారు. మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్తూ ఆదివాసీలు, గిరిజన జాతుల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేశారని చరిత్రకారుల వెల్లడించారన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ హైదరాబాద్‌కు వచ్చి కలరా మహమ్మారిని నిర్మూలించారని, అందుకు గాను నిజాం పాలకులు బంజారాహిల్స్ ప్రాంతంలో సేవాలాల్ కు పశువుల మేతకు అనుమతి ఇచ్చారని చెప్తారన్నారు.సేవాలాల్ ఆత్మగౌరవం,సమానత్వం, ప్రకృతి పరిరక్షణ బోధనలు గిరిజన సమాజానికి మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఏ ఓ మాలోతు బాలాజీ నాయక్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, భూక్య లక్ష్మణ్ నాయక్, లావూరి వెంకన్న, టీజీ యూఎస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర కృష్ణకాంత్ నాయక్, బాణావత్ సైదులు నాయక్, ఎం తిరుపతి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్, గోపి నాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు చిలుకూరు బాలు,దేశిడి శేఖర్ రెడ్డి, ఆడోత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాలి

## ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు

## జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్



**నల్గొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్





స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే లరీదాకారుల ప్రతిభను గుర్తించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయి వరకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదికలేమి కారణంగా క్రీడాకారులు ముందుకు రాలేకపోతున్నారని, సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఆ ప్రతిభకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు. ప్రభుత్వం క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ, ప్రోత్సాహకాలు అందించేందుకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ క్రీడా పోటీల ద్వారా యువతలో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందుతాయని కలెక్టర్ వివరించారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని. నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ కోచ్ లు సెక్రటరీలతో మాట్లాడిన కలెక్టర్ విద్యార్థులకు మెరుగైన క్రీడశిక్షణ కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సీఎం క్రీడా కప్ పోటీలలో భాగంగా హాకీ, బేస్ బాల్, తైక్వాండో, సైకిలింగ్, క్యారం, షూటింగ్, సీలింగ్, రోయింగ్, సెన్సింగ్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, క్రీడల కోచ్ లు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చీదేళ్ళ లో దాతల సహకారంతో అన్నదానం



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా చీదేళ్ల గ్రామంలో చీదెళ్ల పెద్దగుట్టపై ప్రాచీనం కాకతీయ రాజుల నుండి కొలువై ఉన్న మహా శివుని శివలింగం దర్శనం కోసం వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దైవదర్శనం కోసం విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యఫలమని ఎంతో అభినందనీయమని వారన్నారు. కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొల్లగోపుల వీరమ్మగురవయ్య, మాజీ సర్పంచ్ కొండమీది,వెంకన్న, మాజీ సర్పంచ్డ కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ పరెడ్డి సీతారాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకటరెడ్డి, మోదుగు నర్సిరెడ్డి, నూకల శ్రీనివాస్ రెడ్డి, సంకరమద్ది జాన్ రెడ్డి,జూల కంటి రాజశేఖర్ రెడ్డి,జాల నాగరాజు,మడ్డి అంజిబాబు గౌడ్, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల వెంకటరెడ్డి, దొంతగాని రాంబాబు,కీర్తి యలమంచయ్య, సొంటి శ్రీను, వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, సైదిరెడ్డి,ఆవుల అమృతం,కనకయ్య, రమణారెడ్డి, గోపిరెడ్డి,కీర్తి శ్రీను, కొండమీది గోపి కొండమీది పిచ్చయ్య, కొండమీది వెంకన్న, మునగలేటి వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినం

**– కిటకిటలాడిన శివాలయాలు**

**హాలియా,ఫిబ్రవరి15ప్రజా జ్యోతి)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు మారుమోగినాయి.మండల పరిధిలోని పేరూరు హాలియా ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగినాయి.ఆదివారం తెల్లవారుజాము నుంచే నియోజకవర్గ నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి బారులు దీరారు.అపార భక్తి భావంతో కళకళలాడింది.భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు.సోమవారం పేరూరు స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయంలో 16న స్వామివారి కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం17న అగ్నిగుండాలు స్వామివారి నిత్య పూజలతో పాటు సంగీత విభావరి 18 న అశు వాహన సేవ వసంత సేవ గ్రామ ప్రదక్షణ 15 నుండి 17 వరకు గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ



కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి తెలిపారు.ఉత్సవాలను విజయవంతం చేయాలని భక్తులను కోరారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నబోయిన శ్రీనివాస్,దుండిగల నరసింహా, ఎడవల్లి సునీత రాంబాబు, జానపాటి వెంకన్న కోడోజు సైదాచారి,పాండు నాయక్ పూజారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో శివాలయ నిర్మాణం చేయిస్తా

## "ప్రజాజ్యోతి" పత్రిక వార్తకు స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## రాచకొండ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మారుస్తా

## రాచకొండలో పూజలు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు

**సంస్థాన్ నారాయణపురం,**



ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి) : పునర్నిర్మాణం మధ్యలో ఆగిపోయిన



రాచకొండ లోని ప్రాచీన శివాలయ నిర్మాణానికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని భారీ శివలింగం వద్ద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ఆశీర్వచనం పొందారు. ఆదివారం ప్రజాజ్యోతి పత్రిక లో రాజుల కాలం నాటి భారీ శివలింగాన్ని కి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రాచీన శివాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టినట్లు వార్తను ప్రచురించాము. ప్రభుత్వం మారడంతో ఆ దేవాలయ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని దానిని ముందుకు తీసుకువెళ్లాలని మహాశివరాత్రి సందర్భంగా వార్తను ప్రచురించిన విషయం తెలిసిందే. ఆదివారం నాడు మహాశివరాత్రి నీ పురస్కరించుకొని రాచకొండను సందర్శించిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకురావడంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. అనంతరం రాజప్ప సమితి సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన రాచకొండ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా మారుస్తామని అన్నారు. పునర్నిర్మాణం మధ్యలో ఆగిన ప్రాచీన శివాలయాన్ని పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్ర టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి రాచకొండ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన శైవ క్షేత్రంగా విరాజిల్లిన రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి



ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాజప్ప కమిటీ సభ్యులు రాచకొండ లోని దేవాలయాల అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, బుజ్జి నాయక్, సర్పంచులు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, జరుపుల జగన్, కాట్రోత్ కవిత రఘు, లక్ష్మి సాగర్, రాజప్ప సమితి సలహాదారు కడారు అంజిరెడ్డి, అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి సురపల్లి వెంకటేశం, ఆలయ పూజారి శరత్చంద్ర శర్మ, ఎండోమెంట్ ఉద్యోగి చిలువేరు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఫుడ్ కోర్టు యజమాని అదృశ్యం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం సెంటర్లో శ్రీ సాయి ఫుడ్ కోర్ట్ పేరిట హోటల్ నిర్వహిస్తున్న వెనిగళ్ళ గౌతమ్ అదృశ్యమైనట్లు వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు ఆదివారం తెలిపారు. ఈనెల 12వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల సమయంలో అతని తల్లి సాయి కుమారితో చివరిసారిగా ఫోన్లో మాట్లాడిన గౌతమ్ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అదృశ్యమైనట్లు తెలిపారు. అతని ఆచూకీ కోసం మిర్యాలగూడ పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద గాలించిన ఆచూకీ లభించకపోవడంతో తల్లి సాయి కుమారి ఆదివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు. గౌతమ్ సుమారు 5 అడుగుల ఎత్తు ఉండి, చామనఛాయ రంగులో లావుగా ఉంటాడని, ఇంకా నుండి వెళ్లేటప్పుడు తెలుపు రంగు షర్ట్, బ్లూ రంగు జీన్స్ ధరించి ఉన్నాడని ఆచూకీ తెలిసినవారు వన్ టౌన్ పోలీసులకు 8712670149, 9014555290 నెంబర్ల కు సమాచారం అందజేయాలని సిఐ నాగభూషణరావు కోరారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్‌పై ఎస్సై ను సస్పెండ్ చేయాలి - ఎమ్మార్పీఎస్

**చింతలపాలెం ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**

కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన నిందితుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పియస్, ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ, రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో సుమారు 90 రోజులుగా న్యాయపోరాటం కొనసాగుతున్నా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చాలా బాధాకరమని అన్నారు. అదే విధంగా ఈ నెల 28న సూర్యాపేటలో జరిగే ప్రజాగ్రహ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర



నాయకులు చింతిరాల బాలచంద్రుడు, ఇద్దయ్య మాదిగ, సీనియర్ నాయకులు ఏసు, ఆరోను మాదిగ, చింతలపాలెం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపి మాదిగ, శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**నూతనకల్.ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని బక్క హేమ్ల తండాలో ఆదివారం సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి బోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నినావత్ సురేందర్ నాయక్ కేతావత్ మాంగత్య రవీందర్ హరిలాల్ చెన్ను రామ్మూర్తి దామోదర్ సురేందర్ శంకర్ మాన్సింగ్ వీరన్న రవి, సైదా నాగు మూడు మోహన్ వీరితో పాటు సేవాలాల్ సేన వివిధ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# బుజిలపురం 5వ వార్డు ప్రజలకు తీరని లోటు

### ఇండిపెండెంట్ కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

**మోత్కూర్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బుజిలపురం 5వ వార్డు ప్రజలకు ఊహించని రాజకీయ పరిణామం ఎదురైంది. ఇండిపెండెంట్‌గా గెలుపొందిన కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల విశ్వాసంతో గెలిచిన అనురాధ శ్రీనివాస్ రెడ్డి, ఈ నిర్ణయం 5వ వార్డు ఓటర్లలో మిశ్రమ స్పందనకు దారితీసింది. ప్రజల ఆశయాలతో గెలిచిన నాయకురాలు పార్టీ మారడం పట్ల కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తుండగా, అభివృద్ధి దిశగా ఇది సరైన అడుగు అని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ, మోత్కూర్ పట్టణ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు కలిసివచ్చాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది అని తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మోత్కూర్ మున్సిపాలిటీ సీనియర్ నాయకుడు చుక్క వెంకన్న గారు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్ష్మీ నరసింహారెడ్డి, చింతల రాజిరెడ్డి, చింతల సందీప్ రెడ్డి, మహమ్మద్ అస్లాం తదితరులు పాల్గొని కొత్తగా చేరిన నేతలకు స్వాగతం పలికారు. మొత్తానికి మోత్కూర్ మున్సిపాలిటీలో ఈ చేరికలు రాజకీయ సమీకరణాలను మార్చేలా కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో 5వ వార్డు ప్రజల అభిప్రాయాలు ఏ దిశగా మలుపుతీసుకుంటాయో చూడాలి.

# మహా శివరాత్రి పండుగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతి ప్రధానం

**మునుగోడు, ఫిబ్రవరి,15, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిగా గెలుపొందిన లక్ష్మీదేవి గూడెం లయన్స్ టీమ్ కు షీల్డ్ రూ.10,000/మరియు ద్వితీయ బహుమతీగా గెలుపొందిన మునుగోడు టైటాన్స్ టీమ్ కు షీల్డ్ రూ.7,000/నగదును అందజేసి నారబోయిన రవి ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని క్రీడలలో రాణించాలని కోరారు ఎల్లప్పుడు క్రీడాకారులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు అనంతరం క్రీడల నిర్వహణకు దాతలుగా నిలిచిన వారికి ఘనంగా శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమానికి, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, బండారు మల్లేష్ ,దుబ్బ రవి తదితరులు పాల్గొన్నారు




# ఏలేశ్వర స్వామి గట్టుకు పోటెత్తిన భక్తులు

### నదీ మధ్యలో వెలసిన నాథుడికి శివనామ స్మరణతో నీరాజనం

### కిక్కిరిసిన ఏలేశ్వరం లాంచీలు

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి**





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో వెలసిన చారిత్రక పుణ్యక్షేత్రం ఏలేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది సింహాపురి కొండపై వెలసిన ఈ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు తెలుగు రెండు రాష్ట్రాలు తెలంగాణఆంధ్రప్రదేశ్ నుండి వేలాదిగా భక్తులు ఆదివారం తరలివచ్చారు,శ్రీశైల క్షేత్రానికి ఈశాన్య ద్వారంగా పరిగణించబడే ఏలేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకాలు,మరియు ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు చేసిన శివనామస్మరణతో మారుమోగింది,నీటి మధ్యలో ఉన్న ఈ క్షేత్రానికి చేరుకోవడానికి భక్తులు పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన లాంచీలను ఆశ్రయించారు,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీ, తెలంగాణ పర్యాటక శాఖలు ప్రత్యేక లాంచీ సర్వీసులను నడిపాయి.ఈ లాంచీ ప్రయాణం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తుల తాకిడి నెలకొంది దర్శనానంతరం భక్తుల కోసం గట్టుపై భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా నాగార్జునసాగర్ సీఐ శ్రీను నాయక్ నేతృత్వంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ,పడవ ప్రయాణాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

## పుల్లెంల గ్రామంలో శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి వేడుకలో ముఖ్యఅతిథిగా: మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### పుల్లెంల గ్రామ శివాలయ అభివృద్ధికి సహకరిస్తా

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చండూరు ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పుల్లెంల గ్రామంలోని శివాలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి కలిసి పుల్లెంల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణ ప్రక్రియను ప్రారంభించారు. పురాతన ఆలయ అభివృద్ధికి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ



ఫౌండేషన్ పేరు మీద 10 లక్షల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున ఆలయానికి రావడానికి సిసి రోడ్డు పనులు ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చెప్పడతామన్నారు.మనకు ఎన్ని శక్తియుక్తులు వున్నా దేవుడి దయ లేనిది ఏమీ చేయలేమన్నారు.ఆ పరమశివుని కృపతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.



# సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

### బంజార జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయులు సేవాలాల్ మహారాజ్






సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):బంజార జాతిని ఐక్యం చేసి సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ మంగ్యా నాయక్, సంత్ శ్రీ సేవాల్ లాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ లానావత్ పాండు నాయక్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బంజార్ భవన్ లో కో కన్వీనర్ గుగులోతు నాగు నాయక్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నాడు సంచార జీవనం కొనసాగిస్తున్న లంబాడీలను గిరిజనుల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ హింస, మద్యపానం, ధూమపానం వంటి వాటిని వీడి ప్రతీ ఒక్కరికి హిందు ధర్మం గురించి చెప్పి వారిని చైతన్యం చేశారని చెప్పారు.లంబాడీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి వ్యతిరేకంగా ఆయన ఎన్నో ఉద్యమాలను నిర్వహించారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించి సెలవుదినంగా ప్రకటించినట్లు గుర్తు చేశారు.పాలకులు లంబాడీలను విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రత్యేక కార్యచరణ తీసుకోవాలని కోరారు. ఇప్పటికైన లంబాడీలు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకునేందుకు ముందుకు సాగాలన్నారు. లంబాడీల సహకారంతో జిల్లా కేంద్రంలో నిర్మాణం చేపట్టిన ఈ బంజార భవన్ పూర్తి నిర్మాణాన్ని ముందుకు సాగించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.అంతకు ముందు సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ కు ప్రత్యేక నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి లంబాడీలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ ఎల్.లావణ్య, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల నాయకులు, బంజార ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, నాయకులు,వివిధ తండాల నుండి వచ్చిన బంజారలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలపై మల్లన్న ఆశిస్సులు ఉండాలి: సర్పంచ్ నాగలక్ష్మి గణేష్



**నూతనకల్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మల్లన్న గుడి ద్వితీయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించారు గ్రామస్థులు. డప్పుల వాయిద్యాలతో, కోలాటాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సు కోసం మల్లన్న స్వామి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని మొక్కులు పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో యాదవ సంఘం గ్రామపెద్దలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు


సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి సందర్భంగా పరమ శివునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.రాత్రి లింగోద్భవ కాలం నందు మహా అభిషేకం,అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణంను వైభవంగా జరిపించనున్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.నేడు రుద్ర హోమం, కలశ ఉద్వాసన, బలిహరణ, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేషమైన అభిషేకాలు, పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అనంతుల సందీప్, అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, పెద్దిరెడ్డి భరత్, సిహెచ్.వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో మారుమ్రోగిన పిల్లలమర్రి శివాలయాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ది చెందిన చారిత్రక దేవాలయాలైన పిల్లలమర్రి శివాలయాలకు ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పరమశివుని దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు.ఎరకేశ్వర స్వామి, మహాదేవ నామేశ్వర స్వామి, త్రికుటేశ్వర స్వామివారి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ కొండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మహా శివరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణంను వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు.భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లతో పాటు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో దేవాలయ డైరెక్టర్లు చిలుక ఆనంద్, చెరుకుపల్లి కృష్ణ, చెరుకుపల్లి బుచ్చిరాములు, చిత్తలూరి పూజిత,



ఓబల్లోజు తేజస్విని, వల్లాల జానీ, రాయల సైదులు, సురేష్, జానీమియా, దేవాలయ ప్రధాన అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం లో చైన్ స్నాచింగ్

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న ఎస్సై ఇరుగు రవి

**మునుగోడు, ఫిబ్రవరి,15, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం పలివెల గ్రామానికి చెందిన కోరుపోలు వెంకటమ్మ ఆమె యొక్క వ్యవసాయ భూమి లోని చింత చెట్టు కు చింత పండు తెంపుతుండగా, ఎవరో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు కారు లో వచ్చి ఆమె మెడలో ఉన్న రెండు తులాల నల్ల పూసల బంగారు ఆభరణం దొంగిలించుకపోయినారు. ఇట్టి విషయంలో సదరు వెంకటమ్మ కొడుకు అశోక్ మునుగోడు పిఎస్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అని మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు

# కన్నుల విందుగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం


నాంపల్లి,ఫిబ్రవరి,15(ప్రజాజ్యోతి):మహాశివరాత్రి పర్వదినాన ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత కన్నుల విందుగా జరిగింది. శివాలయాలలో అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు అనంతరం శివుడు మరియు పార్వతి దేవి మధ్య ఉండే దైవిక ప్రేమ మరియు సమతుల్యతను విశ్వంలో మొదటి ప్రేమ వివాహంగా జరుగుతున్న శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకను భక్తులు వేద మంత్రోచ్ఛారణల, తలంబ్రాల కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వీక్షించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.



# స్వామివారి కల్యాణంలో పాల్గొన్న నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్గొండ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పరమ పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో వైభవంగా నిర్వహించిన స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఈ సందర్భంగా పరమేశ్వరుని సన్నిధిలో నిలిచి, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ పరమశివుని





కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు. ఓం నమఃశివాయ జపాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ఆశీస్సులు అందుకుని, భక్తులతో కలిసి హారతులు సమర్పించి దైవానుగ్రహం కోరుకున్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.



# మనుసు గొప్పది.. సాయం పెద్దది

**గ్రామ అభివృద్ధికి పునాదులు**
**ముందుకు వచ్చిన ఎన్ఆర్ఐ దంపతులు**
**తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా గ్రామాభివృద్ధి**
**గతంలో పాఠశాలను నిర్మించిన ఎన్ఆర్ఐ**
**సొంతగడ్డపై ఎన్ఆర్ఐ దంపతులకు ఘనసన్మానం**
**అవమానం జరిగిన చోటే సన్మానం అంటున్న కొంతమంది గ్రామ ప్రజలు**




**నూతనకల్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

పల్లెల్లో పుట్టి ఉన్నత విద్యావంతులుగా మారి విదేశాల్లో స్థిరపడిన వాళ్లు ఎంతో మంది. వారిలో మాతృభూమి సేవలో ఉన్నవారు ఎంత మంది అంటే వేళ్ల పైన లెక్కపెట్టుకోవచ్చు. అలాంటి వారిలో చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మర్రి సత్యనారాయణ రెడ్డి-పద్మ దంపతులు ఒకరు. తమ స్వగ్రామం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామం.. ఉన్నత విద్యావంతులు.. అమెరికాలో స్థిరపడ్డారు.. అయినా ఊరి మీదున్న ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. ఉన్న ఊరును కన్న తల్లిని మరిచిపోవద్దు అంటారు. ఆ మాట వారికి గట్టిగా నాటుకు పోయినట్టుంది. ఊరికి అవసరం ఉన్నప్పుడు తమ వంతు సహాయం అందిస్తూనే ఉన్నారు. తాజాగా గ్రామంలోని సర్కారు పాఠశాలకు రంగులు అద్దించి నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.



### వారి సేవలు అమోగం..

ఊరి కోసమే కాదు.. మండలంలోని పలు ప్రాంతాలకు కూడా వారు సేవలందించారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. చాలా సంవత్సరాల కాలం నుంచి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు సొంత భవనం లేక అద్దె భవనాలలో నడిపించాల్సిన పరిస్థితి. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వారు ముందుకు వచ్చారు. మండల కేంద్రంలోని వారి సొంత ఆస్తి రెండు ఎకరాల వ్యవసాయ భూమిని పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మానికి ఇవ్వడమే కాకుంట సొంత ఖర్చులతోనూ నూతన భవనాన్ని నిర్మించిన గొప్ప హృదయం వారిది. ఎంత కాదన్న దాని ఖరీదు రెండు కోట్లకు మీదనే. అంతేకాదు.. మండలంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందించాలని అనుకున్నారు.. అనుకున్నదే తడవు సుమారు అయిదు ఎకరాల భూమిని క్రీడా ప్రాంగణానికి విరాళంగా ఇవ్వడే కాకుండా.. చుట్టూ ప్రహరీ, అందులో ఒక భవనం కట్టించారు కూడా. దాని విలువ అయిదు కోట్ల రూపాయలకు మీదనే. కానీ ఇప్పుడు అది నిరుపయోగంగా పడి ఉండటం బాధాకరం. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ద్వారం కట్టించింది కూడా వారే కావడం విశేషం.

### గ్రామంలో మొదట బడి నిర్మాణం చేసింది వారే..

అందాదగా ఓ నలభై అయిదు సంవత్సరాల క్రితం గ్రామంలో స్కూల్ లేదు. ప్రస్తుత మందడి మధుసూదన్ రెడ్డి ఇంట్లో అప్పట్లో పాఠశాలను నడిపించేవారు. గ్రామానికి ఒక పాఠశాల అవసరం అని గ్రహించిన ఎన్ఆర్ఐ దంపతులు సొంత ఖర్చులతోని పాఠశాలను కట్టించడమే కాకుంటే తర్వాతి కాలంలో కొన్ని తరగతి గదులను సైతం నిర్మించారు అని గ్రామస్థులు చెప్పుతున్నారు. ఆ తర్వాత కాస్త గ్రామ అభివృద్ధికి కొత్తకాలం దూరంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఎందుకంటే మొదట్లో గ్రామంలో పాఠశాలను నిర్మించిన సమయంలో తమ తల్లిదండ్రులు మర్రి రాంరెడ్డి-వెంకట్రామమ్మ జ్ఞాపకార్దంగా కట్టించినట్టు బోర్డ్ పెట్టడానికి అప్పటి పాలకులు నిరాకరించినట్టు తెలుస్తోంది. ఆ విషయంలో కాస్త ఇబ్బందిగా ఫీల్ అయినట్టు తెలుస్తోంది. ఈ తరుణంలోనే వారు గ్రామంలో కాకుండా మండల కేంద్రంలో అభివృద్ధికి అద్దం పట్టినట్టు గ్రామస్థులు చెప్తున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని పాఠశాలకు ముఖద్వారం, పోలీస్ స్టేషన్ సొంత భవనానికి ప్లేస్, క్రీడా స్టేడియం అనడంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు.

### నలభై అయిదు సంవత్సరాల తర్వాత గ్రామాభివృద్ధికి ముందడుగు..

గ్రామానికి చెందిన వారు తమ గ్రామానికి కాకుండ ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని గ్రహించిన గ్రామస్థులు తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారిని కోరినట్టు గ్రామస్థులు చెపుతున్నారు. అమెరికాలో స్థిరపడినప్పటికి తల్లితండ్రులు తిరిగిన గ్రామం, తను పుట్టి పెరిగిన ప్రదేశం కావడంతో గ్రామస్థుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధి చేయాలని వారు భావించినట్టు తెలుస్తుంది. అయితే గతంలో తాము సొంత ఖర్చులతో నిర్మించిన పాఠశాలకు తామే పూర్వవైభవం తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగానే పాఠశాలకు సుమారు 12 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ కొత్తగా రంగులు అద్దడమే కాకుండా, విద్యార్థులను ఆకర్శించేలా గోడలపై మహనీయుల బొమ్మలు వేయించడం, గ్రౌండ్ లో ఉన్న గుంటలను మట్టితో పూడ్చి సమానంగా చేయించడం, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుకు అవసరం అయిన పరికరాలు అందించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తుంది. మండల కేంద్రం నుండి గ్రామానికి వెళ్లే రోడ్ పై ఉన్న గుంటలను పూడ్చడంలో కూడా వారి సహకారం ఉన్నదంటున్నారు గ్రామస్థులు. అందుకు గ్రామ సర్పంచ్ ఎన్ఆర్ఐ సత్యనారాయణ రెడ్డి దంపతులను సంప్రదించినట్టు, వారు కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే గ్రామ అభివృద్ధికి పునాదులు పడుతున్నట్టు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### గ్రామంలో ఘన సన్మానం..

అమెరికా నుండి సొంత గడ్డకు తిరిగి వచ్చిన ఎన్ఆర్ఐ దంపతులకు గ్రామస్థులు నేడు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు గ్రామానికి అందించిన సహకారం, గ్రామ అభివృద్ధిలో వారు చూపించిన చొరవకు వారికి ఇచ్చే ఘన స్వాగతం అంటున్నారు గ్రామస్థులు. అయితే కొంతమంది మాత్రం గతంలో తమ తల్లిదండ్రుల పేర్లను కూడా పెట్టనివ్వలేదని, ఇప్పుడు తమను సన్మానించడానికి ఆహ్వానించారని, తాజా పరిణామాల దృష్ట్యా నాడు అవమానం జరిగిన చోటే నేడు సన్మానం జరుగుతోందంటున్నారు. ఏది ఏమైనా గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎన్ఆర్ఐ సత్యనారయణ రెడ్డి దంపతులను గ్రామస్థుల సమక్షంలో సన్మానించుకోవడం గ్రామ అభివృద్ధికి ముఖద్వారాలు తెరుచుకోవడమే అంటున్నారు ఇంకొంతమంది. మరి చూడాలి ముందు ముందు గ్రామాభివృద్ధికి వారు ఎలాంటి సహాయసహకారాలు అందిస్తారు అనేది.

